దిన పత్రిక
తొలి సమయం



# మున్సిపాలిటీలోని సమస్యలను పరిష్కరించాలి

### చైర్మెన్ కు సమస్యల నివేదికను ఇచ్చిన ప్రజా సంఘాలు



**తొలి సమయంమహబూబాబాద్ ఫిబ్రవరి 25**

మున్సిపల్ పరిధిలో ని 36 వార్డులలోని 104 కాలనీలలో పదిరోజులు గా టీపీజేఏసీ, జేఏసీ, మాలమహానాడు, ఎమ్మార్పీఎస్, పి వై ఎన్ తదితర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సమస్యలపై సమగ్ర సర్వే నిర్వహించడం జరిగింది. ప్రధానంగా శివారు కాలనీలు, విలీన గ్రామల సమస్యలు పట్టణంలో ఎదురవుతున్న పలు సమస్యలను ప్రజలనుండి సేకరించి గుర్తించడమైనది, ముఖ్యంగా డ్రైనేజీ, సిసి రోడ్ ల నిర్మాణం, నీటి ఎద్దడి, వీది లైట్లు, పారిశుధ్య నిర్వహణ, స్మశాన వాటికల నిర్మాణం, గ్రీన్ పార్కుల అభివృద్ధి, పాతబజారులో గ్రంధాలయం, కూరగాయల మార్కెట్ ఏర్పాటు, గాంధీపార్క్ లోని కూరగాయల మార్కెట్ ను నూతంగా నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ లో కి తరలించుట, ఆఫీసర్స్ క్లబ్ స్థలాన్ని స్వాధీన పరుచుకొని అభివృద్ధి పరుచుట, అండర్ డ్రైనేజీల నిర్మాణం, రింగ్ రోడ్డు నిర్మాణం, పారిశుధ్య నిర్వహణ కొరకు అదనపు సిబ్బందిని నియమించుట సమస్యలను ఆయా కాలనీల ప్రజల నుండి తెలుసుకుని ఒక నివేధిక తయారు చేసారు మహబూబాబాద్ మున్సిపల్ పరిధిలోని సమస్యలతో రూపొందించిన నివేధికను మున్సిపల్ చైర్మన్ గుగులోత్ జ్యోతి రమేష్ కి, కమీషనర్ కు , వైస్ చైర్మన్ సూర్ణపు సోమయ్య కు అందజేసి సత్వరమే పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మైస శ్రీనివాసులు, డా. డోలి సత్యనారాయణ, గుగ్గిళ్ల పీరయ్య,పిల్లి సుధాకర్,సోమ విష్ణువర్ధన్, గుజ్జు దేవేందర్, బుర్ర గోవర్ధన్,షేక్ జానీ,హలవత్ లింగ్యా, సామ పాపయ్య, తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలు జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో



**తొలి సమయం, మహబూబాబాద్ ఫిబ్రవరి 25:**

గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలనీ, జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో అన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతూ జ్ఞాన సంపదకు విజ్ఞాన కేంద్రాలుగా, భవితకు బంగారు బాట వేసే నిధి గ్రంథాలయాలు మాత్రమే. విజ్ఞాన భాండాగారాలుగా పేరొందిన గ్రంథాలయాలతో భవితకు బంగారు బాటలు వేసుకోవచ్చు ,ఉన్నంత శిఖరాలు అధిరోహించవచ్చు, ఉన్నంత లక్ష్యాలు సాధించవచ్చు. కాబట్టి జిల్లాలోని మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలు వసూలు చేసిన గ్రంథాలయ పన్ను ఎప్పటికప్పుడు చెల్లించి జిల్లాలోని గ్రంథాలయాల అభివృద్ధికి దోహదపడాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి టీ శ్రీలత, జిల్లా పౌర సంబంధాల అధికారి రాజేంద్రప్రసాద్, తొర్రూరు మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్, మరిపెడ మున్సిపల్ కమిషనర్ విజయ్ ఆనంద్, డోర్నకల్ మున్సిపల్ కమిషనర్ నిరంజన్, రెవిన్యూ ఆఫీసర్ రఘు,, జిల్లా సైన్స్ అధికారి అప్పారావు, కేసముద్రం మున్సిపల్ సీనియర్ అసిస్టెంట్ ఆకుల కిషోర్, డిపిఓ ఆఫీస్ జూనియర్ అసిస్టెంట్ విక్రమ్, రుద్రారపు వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# గాలి వాన బీభత్సం వందల ఎకరాల్లో పంటల నష్టం

### పంట నష్టంతో రైతుల ఆవేదన నష్టపరిహారం కోరుతూ విజ్ఞప్తి

### ఈదురుగాలులకు విద్యుత్ స్తంభాలు కూలివేత సరఫరా నిలిచిపోయింది





**తొలి సమయం కొత్తగూడ 25 ఫిబ్రవరి 2026**

కొత్తగూడ, గంగారం మండలాల్లో వాయుగుండం అల్పపీడనం, ద్రోణి ప్రభావంతో బుధవారం గాలి వాన తీవ్ర బీభత్సం సృష్టించింది. ఒక్కసారిగా కురిసిన అకాల వర్షం, ఈదురుగాలులతో పలుచోట్ల భారీ నష్టం సంభవించింది. మండలంలోని గాంధీనగర్, రౌతుగూడెం, పోగుల్లపల్లి, సాదిరెడ్డిపల్లి గ్రామాల్లో దాదాపు వందల ఎకరాల్లో సాగుచేసిన మొక్కజొన్న పంటలు పూర్తిగా నేలకొరిగాయి. ఆరుగాలం శ్రమించి పండించిన పంట అకాల వర్షానికి నష్టపోవడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెట్టుబడులు పెట్టి సాగు చేసిన పంట పూర్తిగా దెబ్బతినడంతో ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారం ప్రకటించి రైతులను ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.ఇదిలా ఉండగా, సాదిరెడ్డిపల్లి, గంగారం గ్రామాల్లో ఈదురుగాలులకు భారీ వృక్షాలు కూలి విద్యుత్ తీగలపై పడటంతో పలుచోట్ల విద్యుత్ స్తంభాలు నేలమట్టమయ్యాయి. ఘటన సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. అయితే విద్యుత్ స్తంభాలు కూలిపోవడంతో సాదిరెడ్డిపల్లి ప్రాంతంలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.ఈ సందర్భంగా వ్యవసాయాధికారి గ్రామాలను సందర్శించి పంట నష్టాన్ని పరిశీలించినట్లు సమాచారం. రైతులు దిగులుపడకుండా ధైర్యంగా ఉండాలని, దెబ్బతిన్న పంట వివరాలను సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు. పంట బీమా పథకంలో నమోదు చేసిన రైతులు వెంటనే క్లెయిమ్ దరఖాస్తులు సమర్పించాలని, భవిష్యత్తులో ఇలాంటి వాతావరణ మార్పులను దృష్టిలో ఉంచుకుని పంటల సంరక్షణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయాధికారి తెలిపారు.విద్యుత్ శాఖ అధికారులు ఘటనాస్థలాలను పరిశీలించి మరమ్మతు పనులు చేపట్టినట్లు తెలిపారు. కూలిపోయిన విద్యుత్ తీగలకు ఎవరూ దగ్గరగా వెళ్లకూడదని, తడి చేతులతో లేదా నీటి ప్రాంతాల్లో విద్యుత్ పరికరాలను తాకరాదని ప్రజలకు హెచ్చరించారు. ప్రమాదాలు నివారించేందుకు పిల్లలను విద్యుత్ స్తంభాల దగ్గరికి అనుమతించకూడదని సూచించారు. త్వరితగతిన విద్యుత్ సరఫరా పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు వెల్లడించారు.ప్రకృతి విపత్తుతో రైతులు, గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుండగా, సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేసి త్వరితగతిన సహాయక చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# పేదల పక్షాన ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లతో గ్రామాల్లో అభివృద్ధి వెలుగు



**తొలి సమయం కొత్తగూడ 25 ఫిబ్రవరి 2026**

పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా గ్రామాల అభివృద్ధియే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని వెలుబెల్లి సర్పంచ్ వజ్జ అక్షయ్ వర్మ అన్నారు.బుధవారం కొత్తగూడ మండలం వేలుబెల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని బోటుమిత్ తండా గ్రామానికి చెందిన భూక్య కాంతమ్మకు మంజూరైన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తికాగా, ఈ రోజు సంప్రదాయంగా ముగ్గు వేసి గృహ ప్రవేశ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి నూతన సర్పంచ్ వజ్జ అక్షయ్ వర్మ కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేకంగా హాజరై గృహాన్ని పరిశీలించారు. ఇందిరమ్మ ఇల్లు తమ గ్రామానికి రావడం పట్ల భూక్య కాంతమ్మ కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. గత పాలనలో తమ గ్రామానికి ఇలాంటి గృహాలు లేదా అభివృద్ధి పనులు జరగలేదని, ప్రస్తుత ప్రజా పాలనలో తక్కువ కాలంలోనే ఇల్లు మంజూరై పూర్తి కావడం సంతోషకరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు అల్లాడి రాజు, వార్డు సభ్యులు బానోత్ అంబాలి, గుగులోత్ సరిత, వీరన్న తదితరులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# స్తోమత గల ప్రతి ముస్లిం తప్పక ఫీత్ర దానం చెయ్యాలి

### రాష్ట్ర మైనారిటీ నాయకులు డా. నయీమ్ ఖురేషి



**తొలి సమయం, కొత్తగూడెం, ఫిబ్రవరి 25:**

అంజుమన్ వెల్ఫేర్ సొసైటీ జిల్లా అధ్యక్షులు అమీర్ ఖాద్రి రైల్వే మసీదులో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొని నయీమ్ ఖురేషి పవిత్ర రంజాన్ మాసంలో కఠోర ఉపవాస డిఖషాలు ఉంటున్న ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నయీమ్ ఖురేషి మరియు ఏ డబ్లు ఎస్ అధ్యక్షులు అమీర్ ఖాద్రి మాట్లాడుతు ఇస్లాం లో జాకాత్ అనంతరం ఫిట్రా ప్రతి స్తోమత కల్గిన ముస్లిం వ్యక్తి రంజాన్ పండుగ నమాజు కు ముందు ఫిత్ర దానం నిరుపేద వారికీ చెయ్యాలని దీనికై అంజూమ్ వెల్ఫేర్ సొసైటీ ఒక్క ఫీత్ర అనగా రు.120 గ నిశ్చాయించడం జరిగిందని తెలుపుతు జిల్లా ముస్లిం సోదరులకు రంజాన్ మాస శుభాకాంక్షలు తెలిపారు.

# కొత్తగూడెం ఏరియాలో సర్ఫేస్ జనరల్ అసిస్టెంట్ పోస్టులను పూర్తిచేయాలి

### ఏరియా జనరల్ మేనేజర్ కు వినతిపత్రం

### అందించిన రజాక్

**తొలిసమయం, కొత్తగూడెం, ఫిబ్రవరి 25 :**



కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఐఎన్టీయూసీ యూనియన్ ఆధ్వర్యంలో సర్ఫేస్ జనరల్ అసిస్టెంట్ పోస్టుల భర్తీ కొరకు కొత్తగూడెం ఏరియా ఐఎన్టీయూసి యూనియన్ వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ అధ్యక్షతన జల్లి కిరణ్ ఆధ్వర్యంలో జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజుకి బుధవారం వెంకటరమణ జరిగింది.భూగర్భ గనిలో వివిధ నిర్వహిస్తున్న జనరల్ అసిస్టెంట్లతో కలిసి మెమొరండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎండి రజాక్ మాట్లాడుతూ సింగరేణి కొత్తగూడెం ఏరియాలో గత ఆరు సంవత్సరాలుగా ఖాళీగా ఉన్న సర్ఫేస్ జనరల్ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయుటకు ఇటీవల యాజమాన్యం వారు జారీ చేసిన నోటిఫికేషన్‌కు అర్హత కలిగిన అండర్ గ్రౌండ్ నందు పని చేస్తున్న జనరల్ అసిస్టెంట్స్ దరఖాస్తు చేసుకోవడం జరిగిందని తెలిపారు. అట్టి దరఖాస్తులను పంపేలోపు మరల యాజమాన్యం సర్ఫేస్ టు సర్ఫేస్ జనరల్ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయుటకు మరియొక్క సర్కులర్ ను జారీ చేయడం జరిగిందన్నారు.ఈ సర్కులర్ ద్వారా పోస్టులను భర్తీ చేసినట్లయితే అండర్ గ్రౌండ్ నందు విధులు నిర్వహిస్తూ సర్ఫేస్ జనరల్ అసిస్టెంట్ గా వెళ్ళుటకు దరఖాస్తు చేసుకున్న సీనియర్ అండర్ గ్రౌండ్ జనరల్ అసిస్టెంట్ లకు తీవ్ర అన్యాయం జరుగుతుందని కాబట్టి ముందుగా అండర్ గ్రౌండ్ జనరల్ అసిస్టెంట్లతో సర్ఫ్ జనరల్ ఎలక్షన్ పోస్టులను భర్తీ చేసిన తర్వాతనే సర్ఫేస్ టు సర్ఫేస్ జనరల్ అని ఐఎన్టీయూసీ యూనియన్ ద్వారా కోరుకుంటున్నామని , సెక్రటరీ జెనరల్ జనక్ ప్రసాద్ దృష్టికి తీసుకెళ్తామని తెలియజేస్తూ మెమొరండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా జిఎం సానుకూలంగా స్పందించి ఈ విషయాన్ని పై అధికారుల దృష్టిలో తీసుకెళ్లి వీలైనంత తొందరలో సర్ఫేస్ జనరల్ అసిస్టెంట్ పోస్టుల భర్తీని చేయుటకు తన వంతు కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ తో పిట్, బ్రాంచ్, సెంట్రల్ నాయకులు పాటు కే నాగేశ్వరరావు, ఎం.ఎ.సర్వర్, ఎల్. అజయ్, రవికాంత్, క్రాంతి, వినోద్, క్రాంతి, ఏం.పూర్ణ, వెంకటేష్, రబ్బాని, ఉమర్, రఫీ, ఈశ్వర్, ఎండి అజారుద్దీన్, సంతోష్, ఏం.సందీప్, ఎం.రాజ్ కుమార్, దిలీప్, ఓం ప్రకాష్ ఇతర అండర్ గ్రౌండ్ మైన్ నందు విధులు నిర్వహిస్తున్న అండర్ గ్రౌండ్ జనరల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# శివనామస్మరణతో మారుమోగిన గుండం శివాలయం







### భారీగా తరలివచ్చిన భక్తజనం కట్టుదిట్టమైన ఏర్పాట్లు, బందోబస్తు

**కొత్తగూడ తొలి సమయం. 15 ఫిబ్రవరి 2026**

కొత్తగూడ మండలం గుండం తిమ్మాపురంలో కాకతీయుల కాలంలో 12వ శతాబ్దంలో రాతి కట్టలతో నిర్మితమైన ప్రాచీన గుండం శివాలయం శివరాత్రి పర్వదిన సందర్భంగా ఆధ్యాత్మిక కాంతులతో కళకళలాడింది. ఆదివారం నిర్వహించిన మహాశివరాత్రి వేడుకల్లో భాగంగా వేలాదిగా తరలివచ్చిన భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. పూజారి భానుప్రసాద్ ప్రత్యేక పూజలు వచ్చిన భక్తులకు శివుని దర్శనాలు కల్పిస్తూ ఆశీర్వాదాలు కల్పించారు.ఆలయం అంతటా ఓం నమశ్శివాయ నినాదాలు మారుమోగుతూ ఆ ప్రదేశాన్ని పవిత్ర క్షేత్రంగా మార్చాయి.పాకాల సరస్సు మరియు గుండం సరస్సు అనే రెండు చెరువుల నడుమ పచ్చని ప్రకృతి ఒడిలో విరాజిల్లుతున్న ఈ గుండం శివాలయం మూడు రోజుల పాటు జరిగే జాతరతో ఉత్సవ వైభవాన్ని సంతరించుకుంది. చుట్టుపక్కల గ్రామాలు, పట్టణాల నుండి భక్తులు ఎడ్లబండ్లలో, సొంత వాహనాలలో భారీగా చేరుకొని శివుని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ పరిసరాలు భక్తజన సందోహంతో నిండిపోయాయి.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు బోట్ల శ్రీనివాస్, బిట్ల రామచందర్, గుల్లపల్లి శ్రీనివాస్, బిట్ల వేణు, బిట్ల సాంబయ్య, రామకృష్ణ, అనిల్, వెంకటరెడ్డి, ప్రవీణ్ తదితరులు స్థానిక సర్పంచ్ ఆధ్వర్యంలో విశేష ఏర్పాట్లు చేశారు. తాగునీరు, విద్యుత్ దీపాలు, పారిశుధ్యం వంటి సౌకర్యాలను సమృద్ధిగా కల్పించారు.అదే విధంగా కొత్తగూడ ఎస్సై రాజ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో భారీ బందోబస్తు నిర్వహించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు.ఆధ్యాత్మికత, సంప్రదాయం, భక్తి భావంమొత్తం కలిసిన ఈ గుండం జాతర ప్రాంతీయ ప్రజలకు ఒక ఆధ్యాత్మిక పండుగగా నిలిచింది. కాకతీయుల కళా వైభవానికి నిదర్శనమైన ఈ శివాలయం మరోసారి భక్తి ప్రభంజనానికి వేదికైంది. ఇంత గొప్ప చరిత్ర గల దేవాలయానికి నిత్యం భక్తులతో కళకళలాడే గుండం శివాలయం ఇప్పటి వరకు ప్రభుత్వం ఎండోమెంట్ లో చేర్చుకోక పోవడం గమనార్హం ఇప్పటికైనా ఎండోమెంట్ చేర్చి జాతర ఉత్సవాలను ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించాలని కోరుతున్నారు.